'ఎమ్మెల్యే పల్లాపై ప్రభుత్వం కక్ష సాధింపు'

బచ్చన్నపేట, ఆగస్టు 27 : రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పడిగెల కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేయడంతో పాటు, ప్రజల్లో అసంతృప్తి ఉందని తెలియజెప్పడంలో పల్లా సఫలం కావడంతో ఆయనపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. హైడ్రా చర్యలతో హైడ్రామా చేస్తున్నారని అన్నారు. పల్లా కేసులకు భయపడే వ్యక్తి కాదని, ఆయన ఒక ఉద్యమశక్తి అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులపై తప్పుడు కేసులు పెట్టడాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గందమల్ల నరేందర్, యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు సందీప్‌గౌడ్, వినోద్, సందీప్ రెడ్డి, జావీద్, షబ్బీర్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో దీపిక ప్రతిభ

లింగాలఘనపురం, ఆగస్టు 27 : వ్యాసరచన పోటీల్లో పీవీఆర్ పాఠశాల విద్యార్థిని గూడ దీపిక జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ముచ్చంతల్‌లో త్రిదండి చిన జీయర్ చేతుల మీదుగా నిర్వహించిన పోటీల్లో 33 జిల్లాల నుంచి ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన దీపిక వచ్చేనెల 2న జీయర్ స్వామి ఆశ్రమంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొననుంది. ఈ మేకు దీపికను పీవీఆర్ స్కూల్ డైరెక్టర్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన మంద రాములు S/o Late గట్టయ్య R/o కోమల్ల గ్రామము, మం॥ రఘునాథపల్లి, జి॥ జనగాం గారికి మరియు మంద శోభ W/o వెంకటయ్య, R/o కోమల్ల అను వీరి ఇద్దరి మధ్యలో సివిల్ కేసు O.S.No. 257/2015 ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, జనగాం కోర్టు యందు పెండింగ్‌లో ఉంది. అట్టి కేసులో ఉన్నటువంటి భూమి అశ్వరావుపల్లి గ్రామ శివారులో ఉన్న భూమి సర్వే నెం. 322/B/1 (322/B/3) to an extent of Ac. 2-16 గుంటలు గల భూమి జనగామ కోర్టు యందు పెండింగ్‌లో ఉన్నది. కావున కేసులో ఉన్న భూమిపై ఎవరైన ఏ విధమైన లావాదేవీలు జరుపకూడదని ఒక వేళ జరిపినచో అవి చట్టప్రకారం చెల్లనరవు.
తేది. 27-08-2024
ఇట్లు: **తాళ్లపల్లి రాజయ్య** B.Com., LL.B.
అడ్వకేట్ - జనగామ టౌన్ మరియు జిల్లా
Cell: 9848436235

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **DEVULAPALLY SHASHIREKHA** (Old Name), W/o **DEVULAPALLY KOTESHWAR,** R/o. H.No.3-1-243/9/309, Kubera Homes, Kakatiya Colony, Hanumakonda City & Dist., Telangana State-506001., Hereby declare that I have changed my name as **DEVULAPALLY BHAVANI** (New Name) W/o **DEVULAPALLY KOTESHWAR."**

WANTED
jobs Apply Now!
★ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను.
Cell: 8121225656, 8885558638.
NTW-320314

PLOTS FOR SALE
★HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఓబుల్ కేశ్వాపూర్‌లో అదనపు కలెక్టర్, డీసీపీతో కలిసి పనుల పర్యవేక్షణ

జనగామ రూరల్ : ఓబుల్‌కేశ్వాపూర్‌లో గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, డీసీపీ

జనగామ చౌరస్తా : పట్టణంలో కూలిపోయిన డివైడర్‌కు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

జనగామ రూరల్, ఆగస్టు 27 : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలో పర్యటించనున్న సందర్భంగా గ్రామంలోని శ్రీవేంకటేశ్వర ఆలయం సమీపంలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ వచ్చే రూట్ మ్యాపు ప్రకారంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. రోడ్ల మరమ్మతు వెంటనే పూర్తి చేయాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణంలో పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు. పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గవర్నర్‌తో మొక్కలు నాటించే కార్యక్రమం ఉండడంతో పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. గవర్నర్‌కు స్వాగతం పలికే ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సరిత, డీఆర్డీవో వసంత, డీపీవో స్వరూప రాణి, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవోలు ఉప్పుగల్లు సంపత్ కుమార్, రఘు రామరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ

జనగామ చౌరస్తా : గవర్నర్ పర్యటన నేపథ్యంలో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పలు చోట్ల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ దవాఖాన, చంపక్‌హిల్స్ ఎంసీహెచ్ ప్రాంగణంలో కలియ తిరిగారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది గురించి ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గవర్నర్ పర్యటన విజయవంతమయ్యేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ గోపాల్‌రావు, ఏసీపీ పార్థసారథి, అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో మరమ్మతు పనులు

రాష్ట్ర గవర్నర్ జనగామ జిల్లాకు వస్తున్న సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ఇతర రోడ్డు మార్గాల్లో మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలను తొలగించారు. కొంత కాలంగా కూలిపోయి ఉన్న డివైడర్లకు హుటాహుటిన మరమ్మతు పనులు చేపట్టారు.

'హైడ్రాను జిల్లాలో అమలు చేయాలి'

జనగామ చౌరస్తా, ఆగస్టు 27 : హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేత కార్యక్రమాన్ని జనగామ జిల్లాలో కూడా అమలు చేయాలని మంగళవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (ఎన్‌హెచ్ఆర్సీ) ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా ప్రతినిధులు చాడగొండ రమేశ్‌రెడ్డి, ముక్క వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో అనేక చెరువులు, కుంటలు ఆక్రమణకు గరయ్యాయని తెలిపారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే కూల్చివేయాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

జఫర్‌గడ్ : లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎంపీ డాక్టర్ కావ్య

జఫర్‌గడ్/చిల్పూరు, ఆగస్టు 27 : జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి(జి)కి చెందిన ముత్యాల శివాని అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స కోసం మంజూరైన రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంగళవారం హనుమకొండలో బాధితులకు అందజేశారు. ఈ మేరకు బాధితురాలి తల్లి ముత్యాల మంజుల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, కొంతం నగేశ్ పాల్గొన్నారు. అలాగే, చిల్పూరు మండల కేంద్రంలోని పిట్టల రమేశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా అతడికి కూడా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీ కడియం కావ్య అందజేశారు. కార్యక్రమంలో పెసరు బొందయ్య, కొత్తపల్లి యాకరాజు, కనుకటి యాదగిరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

బియ్యం అందజేస్తున్న గ్రామస్తులు

బచ్చన్నపేట, ఆగస్టు 27 : మండలంలోని వీఎస్సార్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నేత కాలియ చిట్టిబాబు సతీమణి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం గ్రామస్తులు పరామర్శించారు. అనంతరం చిట్టిబాబును ఓదార్చి, తమవంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో గొడుగు సతీశ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

బచ్చన్నపేట, ఆగస్టు 27 : మండలంలోని కట్కూర్‌కు చెందిన బొడ్డు కరుణాకర్ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి పరామర్శించారు. ఆనంతరం తనవంతుగా రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కరుణాకర్ పిల్లల చదువుకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నూకల బాల్‌రెడ్డి, శ్రీనివాస్, మసూద్, నర్సింహులు, భిక్షపతి, వెంకటేశ్, భాస్కర్, కరుణాకర్‌రెడ్డి, రమేశ్, క్రాంతి, నరేశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

తిడుగులో ఉచిత వైద్య శిబిరం

జఫర్‌గడ్, ఆగస్టు 27 : మండలంలోని తిడుగులో కూనూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైద్యాధికారి డాక్టర్ రాజమౌళి ఆధ్వర్యంలో 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ చందర్, ఏఎన్ఎం రజిత, శ్రీలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా ఫీవర్ సర్వే

బచ్చన్నపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి సోకకుండా ప్రతి ఇంటిలో దోమల మందు పిచికారీ చేయించారు. ఎంతమందికి జ్వరాలు వచ్చాయో అని వివరాలను సేకరించారు. ప్రతి ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ ఆర్ టీం సభ్యులు రవీందర్, సిబ్బంది హబీబ్, రహమాన్, జిలానీ, బుచ్చిరెడ్డి, సంతోష, ఉపేంద్ర, అరుణ పాల్గొన్నారు.

గుడిసెవాసులను కలిసిన సీపీఐ నాయకులు

బచ్చన్నపేట, ఆగస్టు 27 : మండల కేంద్రంలోని గోపాల్‌నగర్ ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను మంగళవారం సీపీఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఈరి భూమయ్య, మండల కార్యదర్శి బంటు పాండులు మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఈ స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, యాదగిరి, భిక్షపతి, యాదయ్య, మల్లేశం పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే బారికేడ్ల ఏర్పాటు

నిడిగొండ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

రఘునాథపల్లి, ఆగస్టు 27 : ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నిడిగొండ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై యూటర్న్ వద్ద సిబ్బందితో కలిసి సీఐ మంగళవారం బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడిగొండ వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో వాటిని నివారించేందుకు వీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్, యుగేందర్, యాకన్న పాల్గొన్నారు.

కవితకు బెయిల్‌పై బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

పాలకుర్తి రూరల్ : సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పుల, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం రాత్రి జాతీయ రహదారిపై సంబురాలు జరుపుకున్నారు. పటాకులు పేల్చి జై కేసీఆర్, జై కవిత అంటూ నినాదాలు చేశారు. న్యాయం గెలిచిందంటూ నినదించారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కారుపోతుల భిక్షపతి, ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, గొడిశాల మల్లేశ్, ఎల్లబోయిన గిరియాదవ్, తాళ్లపల్లి మహేశ్, వంగాల యాకయ్య, మూబ మహేందర్, భూక్యా వెంకటేశ్, గుండె రమేశ్, చింత పరుశరాములు, చిట్టబోయిన రమేశ్, పైండ్ల రవి, బాసిపాక అబ్బయ్య, బిళ్ల యాదవరెడ్డి, గాదెల శ్రీకాంత్, జోగు అయిలుమల్లు, చింత నరేందర్, మొలుగూరి సోమనర్సయ్య, చింత కొండయ్య, దినేశ్, విక్రం పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, చిలుకమారి నాగేశ్వర్, కటారి పాపారావు, బండి కిరణ్, లకావత్ వెంకట్, ఎడవెల్లి కృష్ణ, వీరమనేని తిమ్మారావు, మామిండ్ల శోభన్ బాబు, కమ్మగాని వెంకటేశ్, గాదేపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో హర్షం..

బచ్చన్నపేట : లిక్కర్ పాలసీ కేసులో ఏ సంబంధం లేకున్నా ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితపై అక్రమంగా ఈడీ కేసులు బనాయించి అన్యాయంగా జైల్లో ఉంచిందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఆమెకు బెయిల్ రావడంపై బచ్చన్నపేటలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ ఎంపీపీ బావండ్ల నాజగ్యోతి కృష్ణంరాజు, వైస్ ఎంపీపీ అనీల్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనకయ్యగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ హర్షం వ్యక్తం చేశారు. వారి వెంట నాయకులు నరేందర్, ఉపేందర్‌రెడ్డి, జావీద్, షబ్బీర్, వినోద్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్, బాల్‌రెడ్డి, కరుణాకర్, కాంసాని సిద్ధారెడ్డి, కోనేటి స్వామి, ముశిని రాజుగౌడ్, శివరాత్రి రాజనర్సు, ఇమ్మడి జితేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కోడూరి శివకుమార్‌గౌడ్, ఆంజనేయులు, కరుణాకర్‌రెడ్డి, కనకయ్య, భాస్కర్‌రెడ్డి, కిష్టయ్య, సిద్ధారెడ్డి, ఫిరోజ్, సిద్ధార్థ్, ఆజాం, ఖలీల్, తార, వినయ్, శశిధర్‌రెడ్డి, మల్లేశం తదితరులు ఉన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో చిల్పూర్ బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, జనగామ జిల్లా యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, చిల్పూర్ యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర, యూత్ నాయకులు పసుల వెంకటేశ్, వేముల రవియాదవ్, గాలి ప్రవీణ్, గుంటి భీములు, రంగు రవి, ఎడ్ల రాజేశ్, భోగం సతీశ్ పాల్గొన్నారు

మార్కెట్‌లోనే ధాన్యం కొనుగోలు చేయాలి

పద్మావతికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జనగామ, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ) : రైతుల ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ కేంద్రంగా రైస్ మిల్లర్లు, అడ్డిదారులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జనగామలో మార్కెటింగ్‌శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ యజమానులు నేరుగా కొనుగోలు చేస్తే మిల్లులను సీజ్ చేయాలన్నారు. అలాగే, మార్కెట్‌కు సరుకులు తెచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని, మార్కెట్ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఉర్సుల కుమార్, మంగ బీరయ్య, హమాలీ యూనియన్ మార్కెట్ అధ్యక్షుడు గుండెల్ని రాజు, కర్రె బీరయ్య పాల్గొన్నారు.

వాహనాల వేలంతో రూ.35 లక్షల ఆదాయం

వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 27 : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించడం ద్వారా ఎక్సైజ్ శాఖకు సుమారు రూ.35 లక్షల ఆదాయం వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత తెలిపారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2023 నుంచి ఏప్రిల్ 2024 వరకు వివిధ కేసుల్లో పట్టుబడిన 15 రోడ్డు వారంటీ వాహనాలు, 8 స్క్రాప్ వాహనాలకు వేలం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి 160 మంది పాల్గొనగా రూ.5లక్షలు ఆదాయం వచ్చింది. కాగా, మూడు నెలల్లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలంలో సుమారు రూ.35 లక్షలు ఆదాయం వచ్చినట్లు సూపరింటెండెంట్ అనిత తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు, ఎస్సై బీ మధు, సిబ్బంది యాకూబ్, శ్రీనివాస్, దస్తగిరి, మహ్మద్ యాకూబ్‌పాష, రాంబాబు, సలీం, శశి పాల్గొన్నారు.

దవాఖానకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 27 : డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు హనుమకొండకు చెందిన ఓ సంస్థ రూ.లక్ష విలువైన వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేసింది. దవాఖానకు వచ్చే రోగులకు తాగునీటికి ఇబ్బంది ఉండడంతో ఆ సంస్థ వాటర్ ప్యూరిఫైర్‌తోపాటు వాటర్ కూలర్‌ను అందజేసింది. ఆ సంస్థకు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

చిల్పూరు : శ్రీకృష్ణుడి అలంకరణలో వేంకటేశ్వరస్వామి

పాలకుర్తి రూరల్ : ఉట్టి కొడుతున్న యువకులు

పాలకుర్తి రూరల్, ఆగస్టు 27: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించారు. అర్చకుడు దేవగిరి అనిల్ శర్మ, సునీల్ శర్మ స్వామి వార్లను ఊరేగింపుగా తీసుకోచ్చారు. ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్సై సాయి ప్రసన్నకుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కుల పెద్దలు చిలువేరు గట్టయ్య, కత్తుల యాకయ్య, బెల్లి యుగేంధర్, కత్తుల యాకయ్య, కత్తుల గణేశ్, గజేందర్, సలేంద్ర రామన్న పాల్గొన్నారు.

చిల్పూరు వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

చిల్పూరు : బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం శ్రీకృష్ణ ఉయ్యాల సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు, మాజీ డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ-మోహన్ చారి దంపతులు, జూనియర్ అసిస్టెంట్ మోహన్, ప్రధాన అర్చకుడు బ్రహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రీ శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది వీరన్న, కార్తీక్, కృష్ణ, మహేశ్, రాజశేఖర్, విశాల్ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

రఘునాథపల్లి : మండలంలోని శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రుక్మిణి, సత్యభామ, సమేత శ్రీవేణుగోపాలస్వామి వారికి ఆరాధన, అభిషేకం, పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కడిగిన ముత్యం కవిత..

దేవరుప్పుల : కేసీఆర్ చెప్పినట్టే ఎమ్మెల్సీ కవిత కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తున్నదని జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి అన్నారు. రాజకీయ పార్టీల కుట్రలతో ఐదు నెలలు జైలులో ఉన్న కవితకు సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడం శుభపరిణామమన్నారు. ఈడీ, సీబీఐ రెండూ కవిత బెయిల్ విషయంలో కావాలని తాత్సారం చేశాయని ఆరోపించారు. నిత్యం ప్రజలతో మమేకమై తిరిగే కవితలాంటి ప్రజాసేవలకురాలిని ఇన్నాళ్లూ కావాలని జైలులో మగ్గేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు కేసీఆర్ చెప్పిన మాటలే నిజమని తేలిందన్నారు. ఉద్యమంలో కీలక భూమిక పోషించిన కవితలాంటి నాయకులకు తెలంగాణ ప్రజలు స్వాగతం పలుకుతారన్నారు.

కోర్టులపై నమ్మకం పెరిగింది..

లింగాలఘనపురం : ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో ప్రజలకు కోర్టులపై నమ్మకం పెరిగిందిని, న్యాయం గెలిచిందని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్ అన్నారు. లింగాలఘనపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయంగా దెబ్బతీసేందుకే కవితపై కుట్రలు పన్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు కూడా ఇదే విషయాన్ని తేటతెల్లం చేసిందన్నారు. కడిగిన ముత్యంలా కవిత కేసుల నుంచి బయటకు రావడం ఖాయమన్నారు.

న్యాయమే గెలిచింది..

జనగామ రూరల్ : ఐదు నెలలు చేయని తప్పుకు శిక్ష అనుభవించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్ఎస్ మండ